# మూసీ

# MUSI

• Samputi : 22 • Sanchika : 03 • Pages : 60 • Rs. : 20
• ISSN 2457-0796 • January 2020













ఆంగ్ల నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు











వ్యవస్థాపకులు
శ్రీ బి.ఎన్.శాస్త్రి

సంపుటి : 22 సంచిక : 3
జనవరి - 2020
'వికారి' పుష్య మాసం

సంపాదకులు
సాగి కమలాకర శర్మ

Printed and Published by
B. Anantha Laxmi
*Type Setting at :*
Kavyasree Graphics
Ph: 934 797 1177
Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్ - 500 013
ఫోన్ : 9347971177
email : editormusi@gmail.com

INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796



# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

## ఈ సంచికలో ...

### వ్యాసాలు

మధ్యయుగంలో తిరుమలతిరుపతి దేవాలయాల సంక్షేమ కార్యక్రమాలు
- చారిత్రక అధ్యయనం ...ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి 7
ఆత్మ విశ్వాసం ... స్వామి వివేకానంద 10
తెలుగు సంస్కృతి వైతాళికుడు - కొమర్రాజు లక్ష్మణరావు... ఘట్టమరాజు 13
మూసీ పదవినోదం-15 ... డా. తాడేపల్లి పతంజలి 16
బి.ఎన్.శాస్త్రి సాహిత్యం-సమాలోచనం జాతీయ సదస్సు నివేదిక... ఎం. అరవింద 17
2019 కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మన మధుసూదన్
...డా. బి. మనోహరి 24
కర్నూలులో అత్యద్భుత శతావధానం... డా. దండెబోయిన పార్వతీదేవి 26
మూసీ వ్యాసాలపై స్పందన...ఆచార్య. బి. నరసింహాచార్యులు 29
పద్య మనోహరం -8 ... డా॥ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు 30
పరి-శోధన - పర్యాలోకనం-6 ... డా. కాకునూరి సూర్యనారాయణ మూర్తి 31
విశ్వనాథ సాహిత్య దర్శనం - 26 ... డా. జె. భారతి 35
వ్యాససమ్మాన్ పురస్కృత గ్రహీత డా. త్రివేణితో ఇంటర్వ్యూ... అట్టెం దత్తయ్య 39
అలంపురి జోగులాంబిక నక్షత్రమాల - పరిశీలన... డా. టి. లీలాకుమారి 43
వట్టికోట 'జైలులోపల కథలు'మానవతావాదం... డా. రాపోలు శ్రీనివాస్ 47
తెలంగాణ యోగులు...శ్రీ గుండోభవగారు... డా. రంగికమల 51
భారతీయ సంగీతం - 40 ... సామల రాజవర్ధన్ 53
శాసనముల ద్వారా తెలుగు భాషా పరిణామము ... కీ.శే. బి.ఎన్.శాస్త్రి 57

### కవితలు

మకర సంక్రాంతి... ఎ.వి. వరదదేశికులు - 5; లలన్ ఫకీర్ కవితలు ... (అ)ఎలనాగ-6; తుకారాం అభంగం ...(అ)మంత్రి శ్రీనివాస్-6; బి.ఎన్.శాస్త్రిగారికి సాహిత్య పట్టాభిషేకం.. తేరాల రమావాణి - 23; సంక్రాంతి వైభవం... గరిశకుర్తి రాజేంద్ర- 28; నా భుజాల మీదుగా... తండ హరీష్‌గౌడ్ - 34; కాలం మహనీయం ... గురిజాల రామశేషయ్య - 37; తెలుగుల సంస్కృతీ విరి - సంక్రాంతి... వి.ఎస్.ఆర్.ఎస్.సోమయాజులు - 38; నేటి భారత స్థితి ... యముగంటి ప్రభాకర్ - 42; అంతా బెగ్గర్సే ... యప్. వివేకానంద -50; కొల్లాపూర్ సాహితీ వైభవం ... వేదార్థం మధుసూదనశర్మ-56.

### సమీక్షలు

విభిన్నవ్యాసాల సాహిత్య వీధి ... డా.టి.శ్రీరంగస్వామి 60
స్వీకృతి ... 62

ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే
కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.

*Printed, Published and Owned by* : B. Anantha Laxmi, 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027. Telangana.
*Office* : 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor* : Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80


# వట్టికోట ఆళ్వారుస్వామి 'జైలు లోపల' కథలు – మానవతావాదం

డా. రాపోలు శ్రీనివాస్, తెలుగుశాఖ, ప్రభుత్వ మహిళా కళాశాల, నల్గొండ. ఫోన్ : 9848 050 694

కేవలం 46 సంవత్సరాలు మాత్రమే జీవించి అసాధారణ ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించిన మహానుభావుడు వట్టికోట ఆళ్వారుస్వామి. పేదరికం శాపం కాదు, ఒక వరం లాంటిదని నిరూపించిన సాహస జీవితం వట్టికోటది. బాల్యంలోనే తండ్రి మరణించడం, కంచనపల్లి సీతారామారావు అనే ఉపాధ్యాయునికి వండిపెట్టడం; తర్వాత కందిబండ గ్రామంలో నారపరాజు రాఘవరావును ఆశ్రయించడం; ఆ తర్వాత హైదరాబాదు చేరుకుని 'గోల్కొండ' పత్రికకు ప్రూఫ్‌రీడర్‌గా పనిచేయడం; అక్కడ సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, ఆదిరాజు వీరభద్రరావు, బూర్గుల రామకృష్ణారావు వంటి మహనీయులతో పరిచయం పెంపొందడం, తదుపరి కాలంలో బెజవాడలో కొన్నాళ్ళు హోటల్‌లో సర్వర్‌గా పనిచేయడం, ఇంగ్లీషు భాషను నేర్చుకోవడం; అక్కడి నుండి మళ్ళీ హైద్రాబాదుకు వచ్చి నారపరాజు బంధువులకు వంటచేసిపెడుతూ ప్రెస్‌లలో ప్రూఫ్‌రీడర్‌గా పనిచేయడం మొదలయిన పరిస్థితులు – పరిణామాలన్నీ పేదరికం – తండ్రి సంరక్షణ లేకపోవడం వల్ల కలిగిన పర్యవసానాలే. ఈ పరిస్థితులే వట్టికోటలో జీవితం పట్ల కసిని, పట్టుదలను పెంచాయి. స్వశక్తితో జీవితంలో ఎదగడానికి పునాదులు వేసాయి. శ్రమతత్వం, తెగింపు, ధైర్యం అలవడ్డాయి. అట్టడుగు స్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించిన ఆళ్వారుస్వామి సూర్యాపేట గ్రంథాలయంలోని పుస్తకాలతోపాటు తన చుట్టూరా ఉన్న మనుషుల మస్తకాలను చదవడం నేర్చుకున్నాడు. ప్రూఫ్‌రీడర్ నుంచి పాత్రికేయుడిగా, పత్రికా సంపాదకుడిగా, ప్రచురణకర్తగా, కథ–నవలా రచయితగా, గ్రంథాల యోద్యమ నిర్మాతగా బహుముఖాలుగా తన ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించాడు.

అందమైన రూపం, మోముపై ఎప్పుడూ చెరగని చిరునవ్వు, నిర్మలమైన మనసు, స్వచ్ఛమైన స్నేహశీలం మనిషిగా ఆకారం దిద్దుకున్నట్టుండే ఆళ్వారుస్వామి ప్రతి వ్యక్తికీ ఆప్తమిత్రుడే. పేదరికంతో పోరాడి, చదువుకు దూరమై శ్రమజీవిగా జీవన పోరాటం చేసిన యోధుడు వట్టికోట. హోటల్ సర్వర్‌గా పనిచేస్తూ జీతంగా వచ్చే 15 రూపాయలలో 8 రూపాయలు పుస్తకాల కోసమే ఖర్చు పెట్టేవాడు. స్వయంగా పట్టుదలతో చదువుకున్నాడు. గొప్ప రచయితగా ఎదిగాడు. ఆల్ హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, రిక్షా కార్మికుల సంఘం, గుమస్తాల సంఘం, రైల్వే ఉద్యోగుల సంఘం మొదలైన సంఘాలకు నాయకత్వం వహించాడు. తెలంగాణాలో దోపిడికి గురవుతున్న ప్రజలను చైతన్యపర్చడానికి 'ప్రజల మనిషి' అనే నవల రాసాడు. ఇట్లా రచయితగా వట్టికోట రిక్షాకార్మికులు, గుమాస్తాలు, సామాన్య ప్రజల బాధలకు సహానుభూతి చెందిన గొప్ప మానవతావాది. మార్గనిర్దేశకుడైన రచయిత.

తెలంగాణ సాయుధపోరాట యోధుడు దొడ్డి కొమరయ్య హత్యోదంతంపై ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పరిశోధనాత్మక నివేదికను వెలువరించాడు. అణగారిన జనం సంక్షేమానికి జీవితాన్ని అర్పించిన మానవతావాది వట్టికోట ఆళ్వారుస్వామి. నిజాంను గడగడలాడించిన 'ఆంధ్రమహాసభ' నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ప్రజలను చైతన్యపరిచాడు. పౌరహక్కుల ఉద్యమంలో




పాలుపంచుకున్నాడు. కాశీనాథుని నాగేశ్వరరావు ప్రభావంతో సూచీ గ్రంథమాల స్థాపించాడు. 35 పుస్తకాలను ముద్రించడమే కాక, నగరాల్లోని, ఊళ్ళల్లోని వీధులలో తిరిగి తక్కువ ధరకు అమ్మి ప్రజలచే చదివించేవాడు. తుదిశ్వాస విడిచేదాక మానవత్వం, సంస్కరణాభి లాష, నిజాయితీ, నిబద్ధతలకు కట్టుబడి జీవించిన మహనీయుడు వట్టికోట ఆళ్వారుస్వామి.

ఆళ్వారుస్వామి ఆరు సంవత్సరాలకుపైగా జైలుశిక్షను అనుభవించాడు. 1942 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొన్నందుకు ముషీరాబాదు జైలులో ఒక సంవత్సరం, నిజాంకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించినందుకు ఐదేండ్లపాటు హైదరాబాదు, సికిందరబాదు, సంగారెడ్డి, వరంగల్, గుల్బర్గా, నిజామాబాదు జైళ్ళలో వివిధ శిక్షలను అనుభవించాడు. తెలంగాణ గ్రామీణ ప్రజల జీవన పోరాటం వట్టికోట రచనలలో కనిపిస్తుంది. ఖైదీల మనస్తత్వాలను ఈ కథలలో వర్ణించాడు. జైలు

సంస్కరణల అవశ్యకతను తెలియజేశాడు. గ్రామాలలోని భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలను కథలలో కళ్ళకు కట్టినట్లు వివరించాడు.

జైలులో తోటి ఖైదీలతో ఆత్మీయంగా మెలగుతూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం సహకరిస్తూ ఉండేవాడు. జైల్లో ఖైదీల జీవితం, స్వీయ అనుభవాలను జోడించి 1955లో "జైలు లోపల" పేరుతో కథలను రచించాడు. ఈ కథలలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల దయనీయ పరిస్థితులను, హృదయవిదారక గాథలను చిత్రించాడు. వట్టికోట రాసిన కథలన్నీ మానవత్వంతో కూడిన వాస్తవగాథలే. దీనికి కారణం దీనస్థితి నుండి ఎదిగినవాడు కావడం: కష్టాలు, బాధలకు చలించే మనస్తత్వం కలిగినవాడు కావడమేనని చెప్పవచ్చు. దయ, జాలి, కరుణలకు అతీతంగా ప్రవర్తించే కఠినాత్ముల స్వభావానికి గురైన పాత్రలలో కనిపించే ఆర్ద్రత, వేదన, ఆక్రోశం, అశక్తతలను చిత్రించాడు. మనిషితనం కోల్పోయిన సమాజ పరిస్థితులను గర్హించాడు.

'పరిగె' కథలో వట్టికోట ఒక దీనాతిదీనుని ఆర్తి, ఆవేదనను రూపుకట్టించాడు. జరిగిన అన్యాయాన్ని తలచుకుని తనివితీరా ఏడ్వడానికి కూడా స్వాతంత్ర్యంలేని జైల్లో కుమిలిపోతూ దు:ఖిస్తున్న మల్లయ్యను సాటిఖైదీలు ఓదార్చడంతో ఈ కథ మొదలవుతుంది. తన ముసలితండ్రిని, ఎదిగిన చెల్లెలిని పోషించే బాధ్యత మల్లయ్య మీదపడుతుంది. ఆకలి బాధ తీర్చుకోవడానికి గ్రామం వెలుపలికి పోయి సాయంకాలం చీకట్లలో ఒక్కొక్క పరిగె కర్రను - అంటే వరి పొలం కోసిన తరువాత మెదలుగా ఒక్కచోట వేసిన ధాన్యం గల వరిమొక్కలను (వరికర్రలను) కట్టలుగా కట్టి పొలం నుండి దూరంగా 'కుప్ప'గా ఏర్పరచిన తరువాత - పొలంలో అక్కడక్కడ రాలిపడి పోయిన వరిమొక్కలను పొలమంతా తిరిగి ఏరుకోవడమే 'పరిగె' ఏరుకోవడం అంటారు. యజమాని పంట అంతా కుప్పబడిపోయింది కనుక దీన్ని తప్పు పట్టేవారు కాదు. కనుక ఓపికతో పేదవారు సేకరించుకునేవారు. ఏరుకుని కట్టగాకట్టి ఇంటికి తిరిగి వస్తున్న మల్లయ్యను వెంబడించిన వ్యక్తి ఆ పరిగెకట్టను తన వరికుప్పనుండి దొంగిలించాడని పోలీసుపటేలుకు ఫిర్యాదు చేస్తాడు. మల్లయ్యను పోలీసుస్టేషనుకు పంపిస్తాడు పోలీసుపటేలు. మల్లయ్య చెల్లెలికి, తండ్రికి దూరమవుతాడు. దొంగతనం నేరంకింద మూడునెలలు జైలుశిక్ష విధించారు. శిక్ష అనుభవిస్తున్న మల్లయ్య ఒకనాడు తన తండ్రి మరణించాడనీ, చెల్లెలు ఊరువిడిచి ఎక్కడికో వెళ్లిపోయిందనీ, ఇల్లు పాడుపడిందనీ తెలుసుకుని బావురుమని ఏడుస్తాడు.

ఆనాటి వ్యవస్థలో అణగారిన వర్గాల దీనస్థితికి ప్రతిబింబం ఈ కథ. కండలు కరిగించి శ్రమపడినా కడుపు నిండని దయనీయస్థితి నాటి ప్రజలది. మానవత్వంలేని భూస్వాములు, పోలీసుపటేళ్ళు వీరి శ్రమను దోచుకునేవారు. నిజాయితీగా ఉన్నప్పటికీ ఆత్మాభిమానాన్ని చంపుకుంటూ ఆవేశాన్ని, ఆక్రోశాన్ని దిగమింగుతూ బతుకీడ్చే ఆనాటి పరిస్థితులను వట్టికోట రూపుకట్టించాడు. పాఠకుల హృదయాలను వేదనాభరితం చేస్తాడు. కనీసావసరమైన పట్టెడు కూడును పొందడానికి ఆనాడు ఎంత జీవనపోరాటం చేయవలసివుండేదో తేటతెల్లంగా తెలియజేసాడు. సాటిమానవుల్లో ఎంత హీనంగా నాటి వ్యవస్థ చూసిందో తెలియజేస్తాడు. పాఠకుల హృదయాన్ని ఆవేశంతో, ఆక్రోశంతో నింపుతాడు వట్టికోట. ఆకలి తీర్చుకునే ప్రయత్నంలో జైలుపాలైన అశక్తుని దీనగాథ 'పరిగె' కథ.

హిందూ ముస్లింల మధ్య అనైక్యతకు, ఘర్షణలకు దారితీసే పరిస్థితులను 'మెదడుకు మేత' కథలో వట్టికోట ఆళ్వారుస్వామి చాలా సరళంగా వివరిస్తాడు. చిన్నచిన్న విషయాలే చిలికిచిలికి గాలివాన అయి మత విద్వేషాలు ఎలా పుట్టుకొస్తాయో, వాటి కారణాలను అద్దం పట్టినట్లు వట్టికోట ఈ కథలో చిత్రించాడు. హుకుంసింగ్, లతీఫ్, మోహన్‌బాబు ఈ మూడు పాత్రలతోనే నడుస్తుంది ఈ కథ. హిందువులకు హుకుంసింగ్, ముస్లింలకు లతీఫ్‌లను ప్రతినిధులను చేసి, వారిని సమన్వయపరిచే పెద్దమనిషిగా మోహన్‌బాబు పాత్రలుంటాయి. హుకుంసింగ్, లతీఫ్‌ల ఆలోచనలను సరిచేసి, వారిని సక్రమమైన మార్గంలో నడిచేలా చేస్తాడు మోహన్‌బాబు.


ఎవరో ఒక ధనికుడు జైల్లో ఉన్న ముస్లిం ఖైదీలకు 'రంజాన్' పండుగ రోజు బిర్యాని తినిపిస్తాడు. ఆ విందు ఆరగించిన లతీఫ్ 'దేవుడు మేలు జేయ నూరేండ్లు బ్రతుకుమని' దీవిస్తాడు. ఆ ధనికుని గురించిగాని, అతడు ఖైదీలకు బిర్యాని పెట్టించడం వెనుకవున్న కారణాలుగానీ తెలియని అమాయకుడు లతీఫ్. అది చూసి మోహన్‌బాబు ఆ ధనికుని నిజస్వరూపాన్ని ఇలా చెబుతాడు. "పొట్టకు పెడ్తే దీవించావు? పొట్ట మాడినవాండ్లు దూషిస్తారు. అయితే అతనికి కలిగేది నీ దీవెన ఫలితమా? వాండ్ల దూషణ ఫలితమా కలిగేది? నీకు తెలియదు లతీఫ్. అతడు తన ఫ్యాక్టరీలో కూలీలకు, ఇంట్లో పనివాండ్లకు సరిగా జీతాలివ్వడు. అక్కడ వాండ్ల నెత్తికొట్టి యిక్కడ యీ విధంగా మీ పొట్ట నింపుతున్నాడు. దానము, ధర్మము, కారుణ్యముపేర వేలు ఖర్చుపెట్టి మీవంటి వాండ్ల వల్ల వచ్చే కీర్తి ప్రతిష్ఠల ముసుగులో కష్టజీవుల నెత్తికొట్టి కోట్ల రూపాయలు గడిస్తారు. అంటే వాండ్లీ విధంగా ఖర్చుపెట్టే డబ్బు వాండ్ల విపరీత లాభాల కింద చేతిమైలతో సమానము" అని మోహన్‌బాబు పాత్రద్వారా చెప్పిస్తాడు. తన కింద పనిచేసే జీతగాండ్లు, పనివాండ్లపట్ల మానవత్వం చూపకుండా వారి శ్రమదోపిడి చేస్తూ కీర్తిప్రతిష్ఠల కోరకు ఎన్ని దానాలుచేసినా వ్యర్థం అని వివరిస్తాడు వట్టికోట. మరో సందర్భంలో తనకు తాను గొప్పవాడినని భావిస్తూ, లతీఫ్ చర్యలను ఎప్పుడూ

అసహ్యించుకునే హుకుంసింగ్ దోషాలను అతని దృష్టికి తెచ్చి, అతని మత దురభిమానాన్ని మార్చే ప్రయత్నం చేస్తాడు. ఈ విధంగా రెండు మతాలవారిని సమన్వయ పరుస్తాడు మోహన్‌బాబు.

ఖైదీలలో పరివర్తన తీసుకురావడానికి, వారు ఆత్మవిమర్శ చేసుకోవడానికి, పశ్చాత్తాపంచెంది తన ప్రవర్తనను మార్చుకోవడానికి; ఆవేశం, తొందరపాటు వల్ల కలిగే పర్యవసానాలను తెలుసు కోవడానికి జైలుశిక్షలు దోహదపడతాయి. మనిషిని చంపిన నేరస్తుడిని శిక్షించే చట్టమే మనిషిని ఉరితీయడం ఎంతవరకు సమంజసమని ఆలోచింపజేసే కథ 'పతితుని హృదయం'. ఈ కథలో తోటి ఖైదీ అయిన 25 ఏండ్ల కుర్రోణ్ణి ఉరితీయడం ఖైదీల మనసులను కలచివేస్తుంది. ఈ సంఘటన సాటిఖైదీ గండయ్యలో ఆవేశాన్ని రగిలిస్తుంది. "మా ఖైదీలకు చుట్టాలము మేము కాకపోతే నీవవుతావా? తిరుపతయ్యా! పిల్లలు గలవాడివి. సంసారం చేస్తున్నావు కూడ. 25 ఏండ్ల వయసు కుర్రోడ్ని పెండ్లికొడుకోలె పట్టుకెళ్ళి స్తంభాని కేలాడదీయడానికి నీకు చేతులెట్లా వచ్చాయి? నీకు కోపమొస్తె మానెగాని నీవు మనిషివి కావయ్యా!" గంభీరంగా అంటూ దఫేదారు తిరుపతయ్యను నిలదీస్తాడు కోపంతో గండయ్య. ఖైదీలు నేరాలకు పాల్పడడానికి దారితీసే పరిస్థితులను గండయ్య చెప్పి, ఖైదీలు మారడానికి సిద్ధంగా ఉంటారని, వారిని మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేయాలనీ గండయ్య అంటాడు. ఈ కథ ద్వారా ఉరిశిక్ష సబబుకాదని పాఠకులను ఆలోచింపజేస్తాడు రచయితగా వట్టికోట. ప్రభుత్వాలు మానవత్వంతో ఖైదీలను అర్థంచేసుకుని, జైలు సంస్కరణలు తీసుకురావాలని బోధిస్తాడు. మనుషులలో నేరప్రవృత్తిని శిక్షించాలి గానీ, నేరస్తులను, కాదని తెలియజేస్తాడు. ఇట్లా ఆలోచనాత్మకమైన మానవీయ విలువలు గలిగిన కథ 'పతితుని హృదయం'.

'అవకాశమిస్తే...' కథలో స్త్రీలు పురుషులకంటే ఏ విషయంలోనూ తక్కువ కారనీ, అవకాశమిస్తే పురుషులకంటే అద్భుతంగా అన్ని రంగాలలో రాణిస్తారనీ, స్త్రీ స్వేచ్ఛను, మహిళాభ్యుదయ ఆవశ్యకతను చెబుతూనే; మరోవైపు తన ప్రమేయం లేకుండానే పరిస్థితుల ప్రభావంతో ఖైదీగా మారిన పఠాను దీనకథను పాఠకుల మనసులు చలించేరీతిలో చెప్పాడు వట్టికోట. "నిజానికి మనదేశంలో జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న వారిలో నూటికి 85 మంది నేరప్రవృత్తి గలవారు కాదు. తక్కిన 15 మంది కూడా స్వభావత: నేరకాండ్రు కారు. పరిస్థితులే వారి నా విధంగా చేశాయి." అని పండిత నెహ్రూ చెప్పినట్లు పరిస్థితులే ఖైదీలను తయారుచేస్తాయనే అంశాలను వాటి పర్యవసనాలను చిత్రించిన కథ ఇది.

పట్టణ నివాసి, చురుకైనవాడు, విద్యార్థిదశలో వ్యాయామ పరిశ్రమ చేసి, వ్యాయామ పోటీలలో గెలుపొందినవాడు, సంపన్నులైన తోటి విద్యార్థుల స్నేహంగల మల్లయ్య విధిలేక ఖైదీగా మారిన కథ 'విధిలేక'. నర్సయ్య తండ్రి రైల్వేమాలి వెంకయ్య ఐదవయేటనే మరణించాడు. నర్సయ్యకు పన్నెండవయేటనే తంటాలుపడి పెండ్లి చేసిన తల్లి తరువాత కొద్దిరోజులకే ప్లేగువ్యాధితో మరణించింది. భార్య పోషణభారం మీదపడడంతో ఉద్యోగం కోసం ప్రయత్నించాడు. అఖాడా స్నేహితుడైన జేబుదొంగ లక్ష్మయ్య ప్రభావంతో ఒకరోజు ధాన్యము దుకాణములో దొంగతనానికి పాల్పడి పోలీసులకు దొరికి పోతాడు. దోపిడినేరం కింద మూడునెలల కఠినశిక్ష పడుతుంది. జైల్లో దొంగతనం వృత్తిగా గలవారి సాహచర్యం వల్ల నర్సయ్య గంజాయి తాగడం




నేర్చుకున్నాడు. గతంలో సంకోచిస్తూ ఆలోచించే నర్సయ్య వెనకాముందు ఆలోచించకుండా జంకుగొంకు లేకుండా ఆచరించడానికి అలవాటుపడ్డాడు. జైలునుండి బయటికి రాగానే లక్ష్మయ్యే స్వయంగా కలిసికొని అతడు జైలులో ఉన్నప్పుడు నర్సయ్య భార్యకు ఆర్థికంగా సహాయపడ్డానని చెప్పాడు. నర్సయ్య లక్ష్మయ్య ముఠాలో చేర్తాడు. కొన్నాళ్ళ తర్వాత తానే స్వంతంగా జేబుదొంగగా మారి బస్టాండులో ఒకరి జేబుకొడుతూ పట్టుబడి తొమ్మిదినెల్ల కఠినశిక్షను పొంది జైలుకు వెళ్తాడు. గొప్ప విద్యావంతునిగా, పరిశోధకునిగా, బలాఢ్యునిగా పేరుప్రఖ్యాతులు పొందాలని ఎన్నో కలలుగన్న నర్సయ్య బీదతనము, నిరాదరణ, నిరుద్యోగము, దుష్టసహవాసాలతో ఖైదీగా మారుతాడు. జైల్లో పరిచయం అయిన కాంగ్రెసువాది ప్రభావంతో పశ్చాత్తాపంతో పరివర్తన చెందుతాడు. కాని అప్పటికే నర్సయ్య భార్య తన పోషణ భారం నర్సయ్య తీసికోకపోవడంవల్ల తాను తిండిబాధ కోర్వలేక విధిలేక సంబంధము తెగతెంపులు చేసికొని లక్ష్మయ్యను వివాహము చేసుకున్నట్లు లేఖ పంపిస్తుంది. దాంతో నర్సయ్య ఉగ్రుడై 'చంపేస్తా లక్ష్మయ్య' అంటూ దు:ఖిస్తాడు. చెడు సహవాసంతో నేరస్తునిగా మారిపోయిన మల్లయ్య కథ ఇది.

# అంతా బెగ్గర్సే

కోర్కెలు తీర్చమని
దైవాన్ని అడుక్కుంటాం!
నాయకులు
ఓటర్లను 'ఓట్లు' అడుక్కుంటారు
లంచమీయండంటూ
చాటుమాటుగ అడుక్కుంటాం!
అప్పులు ఇవ్వమని
విదేశాలను అడుక్కుంటాం!
పార్టీ మారండి అని కేండిడేట్స్‌ను
వెంటబడి అడుక్కుంటారు!
ఆటోవాలాలు బడ్‌కె దేనా అని
బరి తెగించి అడుక్కుంటారు.
బెగ్గింగ్ నేటి హైక్లాస్ నాగరికత
అది మన జన్మ హక్కైంది
రోడ్లపై... గుడిమెట్లపై
ఎండకు ఎండుతూ
వానకు తడుస్తూ...
నానా అవస్థలు పడుతూ
అడుక్కునే నిర్భాగ్యులెందరో?
దర్జాగ... ఠీవిగ... దేబిరిస్తూ
వెంటపడే యాచకులు అనేకులు!
భారతమే బెగ్గర్స్‌మయం
యాచన ఎన్నిటికి ఎన్డ్ అగునో...?
దీనిది అనంతయాత్ర!
సిగ్గు ఎగ్గూ లేని యాచనకు
ముగింపు పలుకులు సాధ్యమా!
అందరూ వేచి చూడాలి!!

**యస్. వివేకానంద**
మైసూర్, ఫోన్ : 995 921 3789

"బాధితులపట్ల కనికరం, ప్రేమ, దయ చూపడం, హింసకు పాల్పడకపోవడం, వసుదైక కుటుంబ భావన కలిగివుండడం, మతసిద్ధాంతాలకు అతీతంగా ఉండడాన్ని మానవతావాదం" అని చెప్పవచ్చు. మానవత్వమే కేంద్రంగా పీడితుల పక్షాన పోరాడిన మహానుభావుడు వట్టికోట ఆళ్వారుస్వామి. వట్టికోట 'జైలు లోపల కథ' లన్నింటిలో సాటిమనిషిని మనిషిగా చూడాలని, అప్పుడే మనిషి మనిషి అవుతాడనే భావన కనిపిస్తుంది. వట్టికోట ఈ కథలలో తెలంగాణ భాష, యాసకు పెద్దపీట వేశాడు. ఇందలి కథావస్తువు వాస్తవికతతో, సంభాషణలు సరళమైన శైలిలో పలుకుబడులతో పాఠకులను ఆకట్టుకుంటాయి. రాజకీయపరమైన, సంక్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో కథలలో మలిచాడు వట్టికోట. వ్యంగ్యం, హాస్యంతో కథలను నడిపిస్తాడు. 'వద్దురో లక్కమా', 'ఎత్తగొట్టారు', 'గట్టాగట్టా', 'గప్పాలు కొడ్తుండు' మొదలైన వ్యావహారిక పదాలు, అఖాడా, బేగారిపని వంటి వాడుక అన్యదేశ్య పదాలు ఆనాటి సామాజిక పరిస్థితులను తెలుపుతాయి.

కథకునిగా, వ్యాసకర్తగా, నవలా రచయితగా, విమర్శకుడిగా, కవిగా, ఉపన్యాసకుడిగా, రచయితగా, ప్రచురణకర్తగా, పరిశోధకుడిగా, గ్రంథాలయ నిర్వాహకుడిగా, అన్నింటి కంటె ముఖ్యంగా మానవతావాదిగా, పోరాటవీరునిగా తెలంగాణా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన బహుముఖ ప్రజ్ఞాశాలి వట్టికోట ఆళ్వారుస్వామి. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయాన్ని శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయంగా ప్రకటించింది. ఇది హైద్రాబాద్ నడిబొడ్డున ఆళ్వారుస్వామి బహుముఖ అక్షరసేవకు ప్రత్యక్షర సాక్ష్యంగా నిలిచి సేవలందిస్తున్నది. వట్టికోట ఆళ్వారుస్వామి తెలంగాణ జాతిరత్నం.

## మూసీ పదవినోదం - 15 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 శి | 2 వ | తా | 3 తి | X | 6 తె | 5 లం | 6 గా | ణ |
| 2 వ | రు | ణా | ల | 4 యం | X | 7 కం | బ | X |
| 3 భా | గు | X | 5 కా | త్ర | X | 8 త | రా | 7 జు |
| 4 ర | చే | గి | ల | బ | డు | X | 9 ప | ర్మా |
| తం | ప | X | కం | ల | X | 8 ప | డి | నా |
| X | 12 ల | త | X | 10 గం | 11 గ | క | X | X |
| 11 స్తా | కూ | త | 9 ము | X | 13 మి | సి | మి | 10 సి |
| 15 మ | ర | మ | ని | షి | X | 14 ట్టు | క | వా |